TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 105 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.09.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# క్లైమాక్స్‌లో ప్రచారం




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ తేదీ సమీపించింది. ఆదివారం ప్రచారం ముగియనుంది. ఆయా రాజకీయపార్టీల ప్రచారం క్లైమాక్స్‌కు చేరింది. సోమవారం మైకులు మూగబోనున్నాయి. ఇంటింటి ప్రచారంలో అనేక మతలబులు జరిగే అవకాశాలు లేకపోలేదని సమాచారం. మూడు పార్టీల అభ్యర్థులు డబ్బును నీళ్లలా ఖర్చుపెడుతున్న నేపథ్యంలో గెలుపుపై అంచనాలు, ఉహాగానాలు పెరిగిపోతున్నాయి. వందల కోట్ల ఖర్చు పెడుతున్నాయనే ప్రచారం సైతం ఉంది. ఆయా మీడియా సంస్థలు, ఇతర ఏజెన్సీలు సర్వేలు సైతం నిర్వహిస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ తరపున ముఖ్యమంత్రితో సహా మంత్రులు, ఇతర సీనియర్ నేతలు ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. తమ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఏకరువు పెడుతున్నారు. రాజీవ్‌గాంధీ విజన్‌ను ఓటర్ల దృష్టికి తెస్తున్నారు. అదే బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తరపున ప్రచారానికి ఆపార్టీ అధినేత కేసీఆర్ రాకపోవడం గమనార్హం. హరీష్‌రావు తండ్రి చనిపోవడంతో కేటీఆరే అంతా తానై వ్యవహరిపస్తున్నాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అరోపణలు, విమర్శలు చేస్తున్నారు. ఇకపోతే బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి తరపున స్థానిక కేంద్ర మంత్రులు, ఒకరిద్దరు ఇతరులు ప్రచారానికి వచ్చారు. కానీ కీలకమైన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ వస్తానని చెప్పి రాలేదు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఎంపీ తేజస్వీ సూర్య, అన్నామల్లే, పురంధేశ్వరి తదితరులు సైతం ప్రచారంలో పాల్గొనలేదు. ఈ విషయంలో ఆ పార్టీలో అసంతృప్తి నెలకొందనే ప్రచారం జరుగుతున్నది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చెబుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి గోపీనాథ్ మరణాన్ని సెంటిమెంట్ కింద వాడుకుంటూనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను గులాబీ నేతలు ఏజెండా చేస్తున్నారు. ఇక బీజేపీ విషయానికొస్తే దివంగత మాగంటి గోపీనాథ్ మరణాన్ని కేంద్ర మంత్రి బండి సంజరుకుమార్ వివాదాస్పదం చేసే ప్రయత్నం చేశారు. సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇదిలావుండగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఉప ఉన్నిక నేపథ్యంలో కీలక ప్రకటన చేశారు. ఈనెల 11 సాయంత్రం నుంచి 15వ తేదీసాయంత్రం వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని ప్రకటించారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలతోపాటు హెూటళ్లు, రెస్టారెంటులు, క్లబ్బులు మూసివేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని స్పష్ట చేశారు. కాగా జూబ్లీహిల్స్‌లో దాదాపు 4.01 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరిని ప్రభావితం చేసేందుకు మూడు పార్టీల అభ్యర్థులు నానాతిప్పలు పడుతున్నారు. 11న పోలింగ్ బూత్‌లకు ఓటర్లు వచ్చేలా అభ్యర్థులు వ్యక్తిగత శ్రద్ధతీసుకుంటున్నారు. బూత్‌లవారీగా ఇప్పటికే కమిటీలు వేసి రప్పించేందుకు శ్రమిస్తున్నారు. ఈ ముక్కోణపు పోటీపట్ల దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. సోషల్‌మీడియాను సైతం అభ్యర్థులు ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. అనేక ఉహాగానాల నేపథ్యంలో అటు పార్టీలు, ఇటు అభ్యర్థులు పోటాపోటీగా ఉప ఎన్నిక బరిని సవాల్‌గా తీసుకున్నారు.

# బీజేపీ హయాంలో అన్ని వ్యవస్థలూ దుర్వినియోగం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీజేపీ హయాంలో దేశంలోని స్వతంత్ర సంస్థలన్నీ దుర్వినియోగమవు తున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీ, సీబీఐ, ఎలక్షన్ కమిషన్ లాంటి వాటిని మోడీ సర్కార్ తన ఇష్టానుసారంగా వాడుకుంటోందని ఆమె విమర్శించారు. ఎల్‌ఐసీని, పోర్టులను కూడా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఉపాధ్యక్షులు కైలాస్, లింగం యాదవ్ తదితరులతో కలిసి ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మీనాక్షి ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ చోరీ అనేది ఇందులో భాగమేనని చెప్పారు. దీనికి వ్యతిరేకంగా తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. లోక్‌సభతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అవకతవకలను ఆయన ఆధారాలతో సహా నిరూపిస్తున్నారని తెలిపారు. కర్నాటకలోని మహదేవ్‌పురం నియోజకవర్గంలో సైతం ఓటర్ల జాబితాలోని తప్పులను, అక్కడ బీజేపీ చేస్తోన్న మోసాలను రాహుల్ ఆధారాలతో సహా బయటపెట్టారని వివరించారు. అయినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలూ తీసుకోకపోవటం శోచనీయమన్నారు. హర్యానా ఎన్నికల్లో కూడా బీజేపీ ఇలాంటి కుట్రలకే పాల్పడిందని చెప్పారు. అక్కడ 25 లక్షలకు పైగా నకిలీ ఓటర్లు ఉన్నారని తెలిపారు. సుమారు 5 లక్షలకు పైగా డూప్లికేట్ ఓటర్లు, తప్పుడు చిరునామాలు, లక్ష మందికి పైగా తప్పుడు ఫొటోలు ఉన్నట్టు తేలిందని విశదీకరించారు. ఒకే మహిళ ఫొటోతో 22 ఎంట్రీలు, మరో మహిళ ఫొటోతో వంద ఓటరు కార్డులున్నాయని చెప్పారు. అందుకే హర్యానాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. బీహార్‌లో తమకు ఓటు వేయబోరని నిర్ధారణకు వచ్చిన తర్వాత అలాంటి ఓటర్ల పేర్లను సర్ పేరుతో బీజేపీ తొలగింపజేసిందని ఆరోపించారు. ఇలాంటి చర్యల వల్ల ఆయా రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఎన్నికల ఫలితాలు వచ్చాయని మీనాక్షి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఓట్ చోరీపై ప్రజలను జాగృతం చేసేందుకు వీలుగా రాహుల్ గాంధీ బీహార్‌లో 'ఓట్ అధికార్ ర్యాలీ'కి శ్రీకారం చుట్టారని ఆమె గుర్తు చేశారు. దీంతో బీజేపీకి వెన్నులో వణుకు మొదలైందని ఎద్దేవా చేశారు. దీంతో అక్కడ 'హర్యానా' ఫార్ములాను అమలు చేసేందుకు కుయుక్తులు పన్నుతోందని దుయ్యబట్టారు. బీజేపీ కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ చేపట్టామని వివరించారు. దీనికి 5 కోట్ల మందికిపైగా మద్దతు పలికారని చెప్పారు. మున్ముందు ఈ కార్యక్రమాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తామని వెల్లడించారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ%ఔ% ఓట్ చోరీకి వ్యతిరేకంగా మన రాష్ట్రంలోనూ సంతకాల సేకరణ చేయాలని నిర్ణయించామని, తుపాను, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వల్ల అది కొంత ఆలస్యమైందని వివరించారు. ఈనెల 11 తర్వాత దాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. పదేండ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్‌ఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్ల చోరీకి పాల్పడిందని విమర్శించారు. గతంలో సీఎస్‌గా పని చేసిన వ్యక్తి అంతకుముందు జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఉన్నప్పుడు ఇలాంటి చర్యలకు శ్రీకారం చుట్టారని ఆరోపించారు. పక్క జిల్లాల ఓటర్లను కూడా జూబ్లీహిల్స్ ఓటర్లుగా చూపారని తెలిపారు. అక్కడ బీజేపీ సహకారంతో బీఆర్‌ఎస్ మూడు సార్లు గెలిచిందని చెప్పారు. హర్యానా, మహారాష్ట్ర, కర్నాటకలో జరిగిన ఓట్‌చోరీనిగుర్తించి, ఇక్కడ ప్రజలు తెలివిగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్ గెలుపు అనేది సోషల్ మీడియాలో తప్ప బయట కాదని ఎద్దేవా చేశారు.కొన్ని సర్వే సంస్థలకు డబ్బులిచ్చిన ఆ పార్టీ తనకు అనుకూలంగా రిపోర్టులను ఇప్పించుకుంటోందని విమర్శించారు. అక్కడ ప్రజలను అంటిపెట్టుకుని ఉన్న నవీన్ యాదవ్‌నుతాము అభ్యర్థిగా ప్రకటించామని చెప్పారు. అందువల్ల కాంగ్రెస్ విజయం ఖాయమంటూ ధీమా వ్యక్తం చేశారు.

# పాలన చాతగాకుంటే దిగిపో




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పరిపాలన చాతగాకుంటే గద్దె దిగిపోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సీఎం మానసిక స్థితిపై అనుమానాలున్నాయని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోతామనే భయంతోనే అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. పదేండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్‌ఎస్‌కు ఓటేసి మాగంటి సునీతను గెలిపించాలని పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ రెండేండ్లలో రేవంత్‌రెడ్డి పాలనలో చేసిందేమీ లేక గత కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలంటున్నారని అన్నారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలన చూసి ఓటేయమని అడిగే నైతిక హక్కు రేవంత్‌రెడ్డికి లేదన్నారు. ఆయన అప్పుడు కాంగ్రెస్‌లో లేరని గుర్తు చేశారు. జలయజ్ఞాన్ని ధనయజ్ఞం అన్నారని చెప్పారు. క్విడ్ ప్రోకో చేసి రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారంటూ వైఎస్‌పై ఆరోపణలు చేశారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆరు గంటల కరెంటు కూడా సక్రమంగా వచ్చేది కాదంటూ రేవంత్‌రెడ్డి అన్నారని గుర్తు చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తప్పు అని ఒప్పుకోవాలనీ, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే జూబ్లీహిల్స్ ప్రజలను ఓట్లడగాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.3,600 కోట్లే ఉన్నాయనడం సరైంది కాదన్నారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా?అని సవాల్ విసిరారు. రూ.ఎనిమిది వేల కోట్లకుపైగా ఫీజు బకాయిలున్నాయని డిమాండ్ చేశారు. బీహార్ ఎన్నికలకు ముందు బడా కాంట్రాక్టర్లకు ఇచ్చిన బిల్లులపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. పిల్లల చదువులు ముఖ్యమా?, కమీషన్లు ముఖ్యమా?అని అడిగారు. మందిని తొక్కడం, మాట తప్పడం రేవంత్‌రెడ్డి నైజమని అన్నారు. వికృత చేష్టలు, విచిత్ర విన్యాసాలు తప్ప ప్రజలకు పనికొచ్చే ఒక్క పని కూడా చేయలేదన్నారు. దొంగే దొంగ అన్నట్టుందిగా రేవంత్ రెడ్డి తీరు ఉందని చెప్పారు. కిషన్‌రెడ్డి, రేవంత్ రెడ్డిదే ఫెవికాల్ బంధమని అన్నారు. ఆయనపై ఓటుకు నోటు కేసులో ఈడీ కేసు ఉందనీ, ఎందుకు విచారణ జరగడం లేదని ప్రశ్నించారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడి చేస్తే ఎందుకు విచారణ జరగడం లేదన్నారు. బీహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారంటూ ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ దాడులు జరిగాయని అన్నారు. బడేబారుతో చోటేబారుకి బలమైన బంధం ఉందన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో పెట్టుబడుల కోసం బహుళజాతి సంస్థలు (ఎంఎన్‌సీ) వరుసలో నిలబడితే ఇప్పుడు యూరియా కోసం రైతులు వరుసలో నిలబడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈనెల 11న జూబ్లీహిల్స్ ఓటర్లు వరుసలో నిలబడి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని ఇప్పటికే నిర్ణయించుకున్నారని అన్నారు. రెండేండ్లలో చేసిన అభివృద్ధి, ఆరు గ్యారంటీల అమలు గురించి చెప్పి కాంగ్రెస్ ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, నగేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బెంజ్ కారులో తిరిగే స్థోమత ఉన్నా నేను గంజికే కనెక్ట్ అయ్యాను: జగ్గారెడ్డి




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: బెంజ్ కారులో తిరిగే స్థోమత ఉన్నప్పటికీ తాను గంజికే కనెక్ట్ అయిన వ్యక్తినని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఒకప్పుడు గంజి తాగిన వాళ్లు ఆ తర్వాత కారులో తిరుగుతూ తాము గతంలో గడిపిన జీవితాన్ని మరిచిపోతున్నారని ఆయన అన్నారు. శనివారం సంగారెడ్డిలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన మిత్రులతో సరదాగా మాట్లాడుతూ, దేశం, రాష్ట్రంలో ఇది పెద్ద సమస్యగా మారిందని ఆయన అన్నారు. గంజి తాగి బతికిన వాళ్లు బెంజ్‌లో తిరిగినప్పటికీ గతాన్ని మరిచిపోకూడదని ఆయన అన్నారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల ప్రక్షాళన



మహబూబ్‌నగర్ : అమృత్ తెలంగాణ: ఎట్టకేలకు ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రక్షాళన మొదలు పెట్టింది. నల్లమల అటవీ ప్రాంతంలో గుట్టలను చీల్చుతూ చేస్తున్న పనుల్లో సొరంగం కూలి 8 మంది కార్మికులు జలదిగ్బంధం అయిన విషయం తెలిసిందే. మూడు నెలలపాటు శ్రమించి ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. సొరంగంలో పొంచి ఉన్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఘటనా స్థలాన్ని అత్యంత ప్రమాద స్థలంగా గుర్తించి అక్కడ ఇనుప కంచె ఏర్పాటు చేసి పనులను నిలిపేశారు. ఇకపై కేంద్ర రక్షణ దళాలు, ఆర్మీ, ఎన్‌జీఆర్‌ఫ్, హైడ్రా లాంటి నైపుణ్యం కల్గిన సంస్థల సలహాలు సూచనల మేరకు పనులు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగానే నాలుగు రోజుల కిందట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్ఎల్‌బీసీ మన్నెవారిపల్లి ఔట్ సొరంగం దగ్గర ఏరియల్ సర్వే నిర్వహణ చేపట్టారు. హెలీ బోర్న్ మ్యాగటిక్ జియో ఫిజికల్ సర్వే ఫలితాల ఆధారంగా పనులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎస్ఎల్‌బీసీ సొరంగం 43.931 కిలోమీటర్లు తవ్వాల్సి ఉంది. ఇది పూర్తయితే అతిపెద్ద పొడవాటి సొరంగం ప్రపంచంలోనే మొదటిది అవుతుంది. 20ఏండ్ల కిందట టీబీఎం ద్వారా మొదలుపెట్టిన సొరంగం పనులు అప్పట్లో చారిత్రాత్మకమని చెప్పొచ్చు. 2005లో శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ పనులను జయప్రకాస్ అసోసియేట్స్ సంస్థకు అప్పగించారు. రూ.1925 కోట్లతో 43.931 కిలోమీటర్ల సొరంగం తవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 34.371 కిలోమీటర్లు తవ్వారు. ఇంకా 9.56 కిలోమీటర్ల పనులు పూర్తి కావల్సి ఉంది.

ప్రమాదంతో ఆగిన పనులు

తిరిగి ఈ ఏడాది ఫిబ్రవరి 22న దోమలపెంట ఇన్‌లెట్ సొరంగంలో పనులు ప్రారంభించగా.. మట్టి పెళ్లలు కూలి 8 మంది కార్మికులు జలదిగ్బంధం అయ్యారు. ఆరుగురు కార్మికుల మృతదేహాలను బయటకు తీసుకురాలేకపోయారు. టీబీఎం మిషన్ దగ్గర ఇనుప కంచె ఏర్పాటు చేసి ఎవరూ లోనికి వెళ్లకుండా చేశారు. సొరంగం పనులు తిరిగి మొదలు పెడితే ఔట్‌లెట్ ద్వారానే ముందుకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.

సర్వే ఫలితాలను బట్టి పనులు

హెలీ టోర్న్ మ్యాగటిక్ జియో ఫిజికల్ సర్వే నివేదిక ఆధారంగా పనులు మొదలు పెట్టనున్నారు. భూగర్భంలో 1000 మీటర్ల లోతులో ఏముందో, అనుధార్మిక, మట్టి, ఇసుక, నీరు వంటి పదార్థాల పరిస్థితి సర్వేలో తెలుస్తుంది.

# తాంసి మండలంలోని మత్తడి వాగు తీరం కార్తిక దీపోత్సవంతో సందడిగా మారింది.





: పాల్గొన్న మహిళలు



హారతి ఇస్తున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి తాంసి మండలంలోని మత్తడి వాగు తీరం కార్తిక దీపోత్సవంతో సందడిగా మారింది. వైభవంగా జరిగిన గంగా హారతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం, కార్తిక స్వామికి ప్రత్యేక అభిషేకాల్లో పాల్గొన్న కలెక్టర్ అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య గంగా హారతిని సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తడి వాగు పరిసరాలు సహజసిద్ధసౌందర్యంతో కళకళలాడుతున్నాయని, గ్రామీణ పర్యాటకం అభివృద్ధికి ఇది అనువైన ప్రదేశమని పేర్కొన్నారు. అవసరమైన మౌలిక వసతుల కల్పనపై సంబంధిత శాఖలతో సమావేశాలు నిర్వహించి చర్యలు వేగవంతం చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కార్తిక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన గంగా హారతిని స్థానికులు భారీగా హాజరై దర్శించుకున్నారు.

# జిల్లాలో స్వచ్ఛత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపునకు నవంబర్ 13, 14 తేదీల్లో విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 13న మండలాల పరిధిలో ఎంపిక చేసిన పంచాయతీల్లో "మన ఊరు %-% మన నీరు'' కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత, గ్రామస్తులతో అవగాహన ర్యాలీలు ఏర్పాటు చేసి, నీటి సంరక్షణపై ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించాలని సూచించారు. అనంతరం పాఠశాలల్లో స్పీచ్‌లు, డిబేట్‌ల ద్వారా నీటి ప్రాముఖ్యత, పొదుపు చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో వర్షపు నీటి నిల్వలు, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. నవంబర్ 14న అన్ని పాఠశాల కాంప్లెక్సుల్లో "ఆరోగ్య జాతర" నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులతో స్కిట్స్, పాటలు, నృత్యాలు నిర్వహించి ఆరోగ్యంపై సందేశాలు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్స్ (పోషక తోటలు)ను ఈజీఎస్ కింద ప్రారంభించాలని ఆదేశించారు స్పెషల్ క్యాంపెయిన్ 5.0లో భాగంగా ప్రతి పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి, పాడైన వస్తువులను ఉపయోగించదగినవి, మరమ్మతు చేయదగినవి, వాడలేనివిగా మూడు రకాలుగా వర్గీకరించాలని కలెక్టర్ సూచించారు. వినియోగం లేని సామగ్రి, స్క్రాప్‌ను గ్రామపంచాయతీకి అప్పగించాలని ఆదేశించారు. పాఠశాలలు, గ్రామాలు పరిశుభ్రత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణలో ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాల అమలులో డిఆర్డిఏ, విద్యాశాఖ, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# సమాజ సేవలో ఊరుకొండ హెడ్ కానిస్టేబుల్..



ఊరుకొండ :అమృత్ తెలంగాణ: ఊరుకొండ మండల కేంద్రంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న దండోత్కర్ వెంకోజి సమాజానికి తన వంతు సేవ అందించాలని సదుద్దేశంతో ఊరుకొండ మండల కేంద్రం నుండి ఊరుకొండ పేట వరకు గల రహదారికి ఇరువైపులా ఉన్న కంప చెట్లను, పిచ్చి మొక్కలను సొంత నిధులతో తొలగించారు. శనివారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు పాఠశాల ఆవరణ మొత్తం గుంతల మయంగా ఏర్పడింది. దీంతో హెడ్ కానిస్టేబుల్ వెంకోజి.. మానవసేవి మాధవసేవ అని పాఠశాల ఆవరణలో గుంతల మయంగా ఉన్న పరిసరాలను మొరం పోసి చదును చేశారు. ఊరుకొండ మండల కేంద్రం నుండి ఊరుకొండ పేట వరకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న కంపచెట్లను, పిచ్చి మొక్కలను తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా, ఇలాంటి రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తుగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు హర్షం చేశారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మోహన్ రావ్ పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్,



బైంసా నవంబర్ 8 అమృత్ తెలంగాణ శనివారం రోజు పార్డి (b), ఏడబిడ్, పెండ్ పెల్లి,గుండెగావ్, గ్రామాలలో బాధిత కుటుంబ సభ్యులను ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు,పటేల్ మరియు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ భైంసా డెవలప్మెంట్ మెంబర్ పాపిన్వార్ మనోజ్, సుభాష్ పాటిల్, గ్రామస్థులతో పాటు బాధిత కుటుంబాలకు పరామర్శించారు . మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని కోరారు

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.......

## కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు......



ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో కార్యకర్తలకు కేకు తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

నిర్మల్ జిల్లా బైంసా నవంబర్ 8 అమృత్ తెలంగాణ బైంసా పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,నూతన రేషన్ కార్డులు మంజూరు మరియు ప్రతి గ్రామంలో 5 నుంచి 50 వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది మరియు వాటికి సంబంధించిన డబ్బులు కూడా రిలీజ్ కావటం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్, వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్ మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు, మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ లు రమేష్, దత్తు రామ్ పటిల్, అరుణ్, బైంసా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దీక్షిత్,మాజీ సర్పంచ్ లు దుప్పి గణేష్, మాక్బుల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మజీద్ చౌదరి,హైమద్ ఖాన్, పాల్గొన్నారు ఎస్ డి ఆలా,రసూల్ కురుషి, సోమాజి, కిషన్,గున్ను బాయి,ఇమ్రాన్, అవినాష్,అర్జున్, ప్రవీణ్,లాల, సాయి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ముధోల్ :అమృత్ తెలంగాణ: నియోజకవర్గం కేంద్రమైన ముధోల్ లోని కొత్త బస్టాండ్ సమీపంలో తెలంగాణ రాష్ట్ర రెండో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను సంతోషంగా జరుపుకొని స్వీట్లు, మిఠాయిల ను పంచుకొని సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకా రం రైతులకు 2 లక్షల రూపాయల ను మాఫీ చేశారన్నారు. అదేవిదంగా ప్రభుత్వ ఆసుపత్రి పండ్లు ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలోడైరెక్టర్ పతంగి కిషన్,సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్, కిషన్ పటేల్, ప్రేమ్ నాథ్ రెడ్డి,పతంగి కిషన్,కాలీద్ పటేల్, అజిజ్,మురళి,

సందూరి యాదవ్,దిగంబర్,ప్రకాష్, భుజంగరావు,అజీజ్ , వల్లె నాగేష్, కాలేవర్ దిగంబర్, జామిల్,బాబు నర్సింలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివోఏపై అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నాము



జోగులాంబ గద్వాల :అమృత్ తెలంగాణ: దరూర్ మండలం రేవులపల్లి గ్రామ వివో ఏ పై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయు అనుబంధం) జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి సంఘాల తిమ్మప్ప అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దరూర్ మండలం రేవులపల్లి గ్రామ వివో ఏ పై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని వి ఓ ఏ ఉద్యోగుల సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. శుక్రవారం రేవులపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా కొందరు వ్యక్తులు అక్కడికి వచ్చి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభించకుండా అడ్డుకోవడమే కాక రైతులకు సైతం ఇబ్బందులు కలిగించారని అన్నారు. గతంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వహణ విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వివో ఏ పై దుష్ప్రచారం చేస్తున్నారని కొనుగోలు సెంటర్ నిర్వహణ కేవలం వివోఏ ఆధ్వర్యంలోనే నడవదని ఐకెపి కి సంబంధించిన అధికారులు, మహిళా సంఘాల బాధ్యుల సమక్షంలో సెంటర్ల నిర్వహణ జరుగుతుందని గత సంవత్సరంలో జరిగిన సెంటర్ నిర్వహణకు సంబంధించి అధికారులు ఆడిట్ కూడా నిర్వహించారని ఆడిట్ లో అవినీతి జరిగినట్లుగా ఎలాంటి ఆరోపణలు రాలేదని సెంటర్ నిర్వహణ పారదర్శకంగా జరిగిందని, కానీ ఇప్పుడు కావాలనే దురుద్దేశంతో కొంతమంది వ్యక్తులు వివో ఏ పై దుష్ప్రచారం చేస్తున్నారని ఇది పూర్తిగా అబద్ధమని అన్నారు. వివో ఏ దళితుడు అయినందున కులం తక్కువ వాడితో మేము ఎలా కలిసి ఉండాలి అనే అక్కసుతో కొందరు కుట్రపన్ని ఇలా ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వ్యక్తులపై చట్టపరంగా ముందుకు వెళ్తామని సంఘం ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. వివో ఏ పై ఆరోపణలు చేస్తున్న వ్యక్తులకు ఏమైనా అనుమానాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలి కానీ వివోఏ కు వ్యక్తిగతంగా పరువు నష్టం కలిగించేలా మీడియాలో అబద్ధాలు మాట్లాడుతూ వ్యక్తిగత పరువుకు భంగం కలిగించడం సరైనది కాదని హితవు పలికారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కుభీర్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన కుభీర్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బషీర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు కార్యకర్తలు కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విదంగా ప్రజ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రైతు రుణమాఫీ, ఉచ్చిత కరెంట్, మహిళలకు బస్సు సౌకర్యం,ఇందిరమ్మ ఇండ్లు తదితర పనులను ప్రారంభించి పేద మధ్య తరగతి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల సదుపాయలు కల్పించి ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు.

## వైద్యం పొందుతూ శాన్విత మృతి



వైద్యం పొందుతూ మృతి చెందిన శాన్విత

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి నవంబర్ 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి కేజీబీవీ,లో అసిస్టెంట్ కుక్‌గా పనిచేస్తున్న గన్నారం దివ్యశ్రీ భర్త ధర్మరాజు యొక్క కుమార్తె శాన్విత,: 4 అను ఆమె తేదీ 20.10.2025 న మధ్యాహ్నం సమయంలో కేజీబీవీ ప్రాంగణంలో ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు కర్రీ గిన్నెలో పడిపోయింది. వెంటనే ఆమెను హైదరాబాద్‌లోని రైన్బో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం 06:52 గంటలకు మరణించింది అని ఆమె తల్లి గన్నారం దివ్యశ్రీ పోలీస్ స్టేషన్ నర్సాపూర్ జి యందు ఫిర్యాదు చేయగా ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...... ఒకరికి స్వల్ప గాయాలు.....



రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలంలో ఎస్సై గణేష్




రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయుడు రాజ్ కుమార్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి నవంబర్ 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని నందన్ ఎక్స్ రోడ్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది నిర్మల్ కు చెందిన రాజ్ కుమార్, ప్రైవేట్ పాఠశాల బైంసా వాసవి హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ నిర్మల్ నుండి బైంసా వాసవి హై స్కూల్ కు ప్రతిరోజు తన మోటార్ వాహనంపై వెళ్తూ ఇంటికి వచ్చేవాడు శనివారం విధులు ముగించుకొని నిర్మల్ వస్తుండగా సాయంత్రం నందన్ ఎక్స్ రోడ్ జాతీయ రహదారిపై ఐచర్ వాహనాన్ని ఓవర్టేక్ చేసే సమయంలో బైకు అదుపుతప్పి కింద పడడంతో అతని తలపై నుండి గుర్తు తెలియని వాహనం వెళ్లగా తలభాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది, అదే వాహనంపై ఉన్న నర్సాపూర్ గ్రామానికి చెందిన భూమరెడ్డి, టీచర్ కు స్వల్ప గాయాలు కావడంతో ప్రమాదం తప్పింది కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## పదమూడవ వార్డు సందర్శించిన కృష్ణారావు.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 08: మెట్ పల్లి పట్టణం 13వ వార్డు కిషన్ నగర్ కాలనీలో నిన్న సాయంకాలం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కాలనీ సమస్యలపై సందర్శించారు కాలనీవాసులు ఆయనకు అభివృద్ధి పనులపై కాలనీ సొసైటీ సభ్యులు మహిళలు వినతి పత్రం అందించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని బాలకృష్ణ నగర్ లో పలు సమస్యలపై అభివృద్ధి పనులపై వినతి పత్రం అందించడం జరిగిందని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జట్టిలింగం కాలనీ సొసైటీ అధ్యక్షులు తోట ప్రవీణ్, కొమ్ముల సంతోష్ రెడ్డి,తోట ప్రసాద్, సాంబారి శ్రీనివాస్, చంద్రగిరి రమేష్, చొప్పరి శ్రీనివాస్,శంకర్,రమేష్, శ్రీకాంత్,రమణ చారి,కోరి రమేష్,కాలనీవాసులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యం.. టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 08: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. శనివారం హిమంగూడలో మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి తన అనుచరులతో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ముస్లిం మత పెద్ద ను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పాటుపడుతుందని. నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎబిజెఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాదస్తు రాజేష్.




మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 08 : అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ కార్యాలయంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ (ఎబిజెఎఫ్) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహ్మద్ అబ్దుల్ ముస్సావీర్ ఆదేశాల మేరకు (ఎబిజెఎఫ్) జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా మాదస్తు రాజేష్ ను నియమిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రాల హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎబిజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిబడిన మాదస్తు రాజేష్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర కార్యవర్గాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, జగిత్యాల జిల్లాలో అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాదస్తు రాజేష్ పేర్కొన్నారు.

## కోరుట్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 08:రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, కోరుట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణంలోని జువ్వాడి భవన్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నిబద్ధత తెలంగాణకు కొత్త దిశను చూపుతోందని, ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఆయన వెంట నడవాలని, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో నిండునూరేళ్ల కొనసాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు గౌరవ ప్రతిష్టలు పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలి.

మండల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు.
విపిఓ విధానాన్ని అమలు చేసి సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి.
పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు సక్రమంగా జరగాలి.
బాధితుల ఫిర్యాదులను పరిష్కరించే దిశగా కృషి చేయాలి
విధులలో నిజాయితీ, క్రమశిక్షణ తప్పనిసరి.
నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి.
మండలంలో సిసిటివి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి.
తాంసి పోలీస్ స్టేషన్ పరిశీలన. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఈరోజు తాంసి పోలీస్ స్టేషన్ను సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారిని పూల మొక్కతో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మరియు రూరల్ సీఐ కె ఫణిధర్, తాంసి ఎస్ఐ జీవన్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. మొదటగా సిబ్బంది ఏర్పాటుచేసిన గౌరవ వందనాన్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ, పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతపై ప్రశంసించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయించి, పోలీసు గౌరవ ప్రతిష్టలు పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలన్నారు. సమాజంలో నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఉండాలని, అమాయకులను, బాధితులను మోసం చేసే మోసగాళ్ల పై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని సూచించారు. పోలీసు గౌరవానికి భంగం కలిగించే వారిని, విధులకు ఆటంకపరచిన వారిని ఉపేక్షించరాదని తెలియజేశారు. మండలంలో ప్రతి ఒక్క గ్రామానికి విపిఓ ని కేటాయించి వీలైనంత సార్లు సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని ఆ సాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాహన ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై సాయంత్రం సమయాలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పర్యవేక్షించాలన్నారు. మండలంలో ఎలాంటి గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలు సేవించడం, రవాణా, పండించడం, వ్యాపారం లాంటివి జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల నిర్వహించే నేరస్తులపై కేసులు నమోదు చేస్తూ ఉండాలని తెలిపారు. మండలంలో నేరాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని సైబర్ క్రైమ్, మహిళల పట్ల జరుగు నేరాలు, బాలికల పట్ల జరుగు నేరాలపై, బాల్య వివాహాలు జరగకుండా చైతన్య పరచాలని సూచించారు. యువతకు భవిష్యత్తుపై మరియు వారి బాధ్యతలను తెలిసే విధంగా చైతన్య పరచాలన్నారు. గ్రామంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తూ, గ్రామస్తులకు సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత పై తెలియజేయాలన్నారు. రికార్డులను పరిశీలించి ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను దర్యాప్తు పూర్తి చేసి కోర్టు నందు చార్జి షీటు దాఖలు చేయాలని తెలియజేశారు. రిసెప్షన్, బ్లూ కోర్ట్ ,డయల్ హండ్రెడ్, సిడిఓ, వర్టికల్స్ నిర్వహించే సిబ్బంది విధులను ప్రతివారం క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బంది సమక్షంలో అధికారులందరూ మొక్కలు నాటి పచ్చదనం పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది కి కేటాయించిన పోలీసు ఆర్టికల్స్ మరియు సామాగ్రిని పరిశీలించి సర్వీసును సక్రమంగా నిర్వహించాలని ఎలాంటి రిమార్కులు లేకుండా ఉండాలని తెలిపారు. ప్రతి శనివారం పోలీస్ పరేడ్ నిర్వహిస్తూ ఉండాలని, పరేడ్ వల్ల శారీరక మానసిక దృఢత్వం లభిస్తాయి అని, పోలీసు గౌరవం పరేడ్ వల్ల లభిస్తుందని తెలిపారు. లాఠీ పరేడ్ నిర్వహించి, అత్యవసర పరిస్థితులలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణను పరిశీలించారు. విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి రూరల్ సీఐ కె ఫణిందర్ తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదారం లేని ఆరోపణలు మానుకోవాలి.



మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 08:జగిత్యాల జిల్లామోతే రోడ్డులోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా జీవితంలో బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు. తనపై మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రావణి చేసిన ఆరోపణలు అర్థరహితమని, వాటిని ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్, బాలే శంకర్, క్యాదసు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్తు మాత్రలు విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

మిర్యాలగూడ : ఏపీ లోని పల్నాడు జిల్లా కారంపూడిలో ఓ మెడికల్ షాప్ నుంచి మత్తు మాత్రలు తెచ్చి విక్రయిస్తున్న ఇద్దరు యువకులతో పాటు మెడికల్ షాప్ నిర్వాహకుడిని శనివారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను డీఎస్పీ రాజశేఖర్ రాజు వివరించారు. పట్టణంలోని సీతారాంపురం కాలనీకి చెందిన మచ్చ నవీన్, నక్క మహేష్ అనే ఇద్దరు యువకులు గంజాయి మత్తు పదార్థాలకు బానిసలుగా మారారు. కొద్ది రోజులుగా పోలీసు లు గంజాయి పై ఉక్కు పాదం మోపడంతో మత్తు కోసం స్పాష్మో ప్రాక్సవన్ ప్లస్ అనే మత్తు మాత్రలకు అలవాటు పడ్డారు. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా మాత్రలు విక్రయించక పోవడంతో ఏపీ లోని పల్నాడు జిల్లా కారంపూడిలోని వీరభద్ర మెడికల్ షాప్ నుంచి వాటిని కొని తెచ్చి మత్తుకోసం వాడే వారు. 8 టాబ్లెట్లు ఉండే ఒక్కో స్ట్రిప్ రూ. 150 లకు కొనుగోలు చేసిన టాబ్లెట్లను వీరిద్దరూ వినియోగించడంతో పాటు అధికధరలకు ఇతరులకు విక్రయిస్తున్నారు.

శనివారం తెల్లవారు జామున ఈదులగూడ చౌరస్తా వద్ద తనిఖీ చేస్తుండగా రెండు కవర్ల తో అనుమానస్పదంగా తిరుగుతున్న ఇద్దరితో పాటు మెడికల్ షాప్ నిర్వాహకుడు శెట్టి హనుమంత రావులు పట్టుబడగా తహసీల్దార్ ఎదుట పంచ్ ల సమక్షంలో అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. వారి వద్ద నుంచి 280 మత్తు మాత్రలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మెడికల్ షాప్ యజమాని శెట్టి జయ రామచంద్ర ప్రసాద్ పరారిలో ఉన్నట్లు తెలిపారు. ఎవరైనా నిషేధిత గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించినా విక్రయించినా, తరలించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితులను గుర్తించడంలో చాక చక్యంగా వ్యవహరించిన ఒన్ టౌన్ సీఐ నాగభూషణ రావు, ఎస్సై సైదిరెడ్డి, హెడ్

## నేరడిగొండ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..!!



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న మండల అధ్యక్షులు ఆడే వసంతరావు నేరడిగొండ మండల కేంద్రంలో క్యాప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా జరుపుతూ మండల అధ్యక్షులు ఆడే వసంత్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకుతో కలిసి కేక్ కట్ చేస్తూ ఒకరిని ఒకరు తినిపిస్తూ ఘనంగా జరుపుకున్నారు అలాగే మండల అధ్యక్షులు మాట్లాడుతూ పదేళ్ల కారు చీకట్లలో ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడు వెలుగుతున్న కాంతి కిరణంలా ఈ రాష్ట్రాన్ని మార్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రైతు బాంధవుడు జెడ్పిటిసి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు ఎదిగి ప్రశ్నించే గొంతుక ప్రజల గొంతుక అయినటువంటి నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడు రవి కుమార్ PACS చైర్మన్ మందుల రమేష్ మైనార్టీ చైర్మన్ షేక్ వాకిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, పాలశంకర్, కమల్ సింగ్ నారాయణరెడ్డి మురళి కపిల్ దేవ్ మౌలానా మురళి గౌడ్ నారాయణ గౌడ్ , ఆడే రమేష్, గజ్జెల అశోక్,దయాకర్ హనుమంతు,జీవన్, రాథోడ్ వసంతరావు బానోతు వసంత్ రావు రమేష్ రెడ్డి, ప్రవీణ్,ఆసిఫ్,ఆత్రం నాగేష్, తదితరులుపాల్గొన్నారు...

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలి

మిర్యాలగూడ : అమృత్ తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఏం ఏ సలీం కోరారు. జూబ్లీ హిల్స్ ఎన్నిక ప్రచారంలో భాగంగా బోరబండ లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వం పాటు పడుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు.

## యకిన్పూర్ లో కుక్కల స్వైర విహారం ఆందోళనలో ప్రజలు.



కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 08: జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ పరిధిలోని యకిన్ పూర్ గ్రామంలో వీధి కుక్కల బెడద తీవ్రమైంది. బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, గ్రామస్తులు నిత్యం భయంతో బతుకుతున్నారు. సుమారు 15 కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహనదారులను, పాదాచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా, అధికారులు నామమాత్రపు చర్యలు మాత్రమే తీసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్నారులపై దాడి జరగకముందే, ప్రజలకు పెద్ద ప్రమాదం సంభవించకముందే వీధి కుక్కలను పట్టి ప్రభుత్వ ఆదేశానుసారం తరలించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గంజాయి తరలిస్తున్న యువకుడిని పట్టుకున్న పోలీసులు.




కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 08:జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని ఐలాపూర్ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, ఐలాపూర్ గ్రామానికి చెందిన నల్ల విశాల్ అనే యువకుడు స్కూటీపై 100 గ్రాముల గంజాయితో కోరుట్ల పట్టణానికి వస్తుండగా ఎస్సై చిరంజీవి తన సిబ్బందితో పట్టుకున్నారు. అతని స్కూటీతో సహా గంజాయిని సీజ్ చేసి, నల్ల విశాల్తో పాటు గంజాయి అమ్మిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సౌదీ అరేబియాలో ఇరుక్కు పోయిన నా భర్తను రప్పించాలని వినతి.

పెగడపల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 08:మండలం లోని బతికేపల్లి గ్రామానికి చెందిన బెక్కం శ్రీను, ఉపాధి కోసం 2019లో సౌదీ అరేబియా వెళ్ళాడు. అక్కడ జీతం సరిగా ఇవ్వకపోవడంతో కంపెనీ నుండి బయటకు వచ్చి ఇరుక్కుపోయాడు. చేతిలో డబ్బులు లేక కష్టాలు పడుతున్న తన భర్తను ఇండియాకు రప్పించాలని బాధిత మహిళ బెక్కం అనిత, తన ఇద్దరు కూతుళు , ఒక బాబుతో కలిసి శనివారం హైదరాబాద్లోని ప్రవాసీ ప్రజావాణిలో ఎన్నారై కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యను సీఎం ప్రజావాణి ఇంచార్జీ డా.చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా శ్రీనును స్వదేశానికి రప్పించేందుకు కృషి చేస్తామని మంద భీమ్ రెడ్డి హామీ ఇచ్చారు.




వినతి పత్రం అందజేస్తున్న బాధిత మహిళ

## ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య.

కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ నవంబర్ 08: కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో పుల్లవేణి రాజశేఖర్ (36) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. దుబాయి వెళ్లి వచ్చిన రాజశేఖర్, అయిలాపూర్లో హోటల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అప్పులు కావడంతో మద్యానికి బానిసై, గురువారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం గ్రామశివారులోని గుట్ట వద్ద చెట్టుకు ఉరివేసుకుని కనిపించాడు. భార్య సంధ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.



## బీసీ అభ్యర్థికి బీ-ఫాం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ది: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి

తలకొండపల్లి బీసీ అభ్యర్థికి బీ ఫాం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా జూబ్లీహిల్స్ లోని యూసుఫ్ గూడా లో కేక్ కట్ చేసిన దేవుని పడగల్ మాజీ సర్పంచ్ కాడ మౌని శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, మాజీ ఉపసర్పంచ్ జల్లెల శ్రీశైలం యాదవ్, అంబటి బిక్షపతి, బర్ల రఘుపతి, బండగల కృష్ణ, గురిగళ్ళ కరుణాకర్ జూబ్లీహిల్స్ యూసుఫ్ గూడా స్థానిక నాయకులతో చేసుకోవడం జరిగింది.


## ప్రేమలు బ్యూటీకి మరో బంపర్ ఆఫర్..!



తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. మలయాళ భామ మమితా బైజు ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ ని తెచ్చుకుంది. ప్రేమలు ఒక రెగ్యులర్ లవ్ స్టోరీనే కానీ అందులో నటించిన మమితా తన క్యూట్ లుక్స్, ఎక్స్ ప్రెషన్స్ తో యువత హృదయాలను దోచేసింది. ప్రేమలు బ్యూటీకి వచ్చిన ఈ క్రేజ్ ని క్యాష్ చేసుకోవాలని దర్శక నిర్మాతలు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ లో మమితా బైజుకి ఉన్న ఫ్యాన్స్ దృష్టిలో ఉంచుకుని ఆమెను ఇక్కడ సినిమాల్లో తీసుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే మాస్ మహరాజ్ రవితేజ సినిమాలో మమితా నటిస్తుందని తెలుస్తుంది. కిశోర్ తిరుమల డైరెక్షన్ లో చేస్తున్న అనార్కలి సినిమాలో మమితా బైజు నటిస్తుందని టాక్. ఈ సినిమాలో కయదు లోహర్ కూడా మరో హీరోయిన్ గా నటిస్తుందని చెబుతున్నారు. ఐతే ఈ సినిమాతో పాటుగా మమితా టాలీవుడ్ లో మరో బంపర్ ఆఫర్ అందుకుందని ఫిల్మ్ నగర్ టాక్. తెలుగులో ఒక క్రేజీ సినిమాలో హీరోయిన్ గా మమితాని ఓకే చేశారట. క్రేజీ హీరో స్టార్ డైరెక్టర్ కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని తెలుస్తుంది. మమితా కూడా స్టోరీ వినగానే కనెక్ట్ అయ్యిందట. తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. ఐతే ఇప్పుడు అమ్మడు వరుస తెలుగు సినిమాలు చేసేందుకు రెడీ అయ్యింది. రవితేజ సినిమాలో మంచి రోల్ చేస్తుందని తెలుస్తుండగా ఈ సినిమాతో పాటు మరో కొత్త సినిమాకు లాక్ అయినట్టు తెలుస్తుంది. స్క్రీన్ మీద మమితా క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ కుర్రాళ్లను గిలిగింతలు పెట్టిస్తుంది. అందుకే యూత్ లో ఆమెకు ఉన్న ఈ క్రేజ్ ని పర్ఫెక్ట్ గా వాడుకోవాలని చూస్తున్నారు. మమితా బైజు తెలుగుతో పాటుగా తమిళ్, మలయాళ సినిమాల్లో రాణిస్తుంది. ప్రస్తుతం అమ్మడు దళపతి విజయ్ జన నాయగన్ లో కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తుంది. ఆ సినిమాలో పూజా హెగ్దే కూడా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. సౌత్ లో తన మార్క్ నటనతో ఆకట్టుకుంటున్న మమితా తెలుగులో బిజీ హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకోవాలని చూస్తుంది.

## టాప్ స్టార్లు చేయలేనిది విజయ్ చేస్తున్నాడు

ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరికి వెళ్లడం చాలా కామనైపోయింది. ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరికి వెళ్లడం చాలా కామనైపోయింది. ఈ మధ్య అది మరీ ఎక్కువైపోయింది. 2023లో హాయ్ నాన్న సినిమాతో డైరెక్టర్ గా టాలీవుడ్ కు పరిచయమైన శౌర్యువ్ మొదటి సినిమాతోనే మంచి హిట్ ను తన అకౌంట్ లో వేసుకున్నాడు. హాయ్ నాన్న లాంటి కత్తిమీద సాము కథను అతను డెలివర్ చేసిన విధానం అందరినీ మెప్పించింది. దీంతో హాయ్ నాన్న తర్వాత శౌర్యువ్ ఎవరితో సినిమా చేస్తాడనే ఆసక్తి అందరిలోనూ పెరిగిపోయింది. కానీ ఆ సినిమా రిలీజై ఏడాది దాటినా ఇప్పటికీ శౌర్యువ్ తన నెక్ట్స్ మూవీని అనౌన్స్ చేసింది లేదు. మధ్యలో ఎన్టీఆర్ తో సినిమా చేస్తాడని అన్నారు కానీ అది పట్టాలెక్కలేదు. ఎన్టీఆర్ కోసం శౌర్యువ్ ఓ పవర్ఫుల్ యాక్షన్ డ్రామాను రెడీ చేసుకున్నాడు. ఆ యాక్షన్ మూవీని ఎన్టీఆర్ తో పట్టాలెక్కించడానికి శౌర్యువ్ ఎన్నో రకాలుగా ప్రయత్నించాడు



కానీ తారక్ షెడ్యూల్ పలు సినిమాలతో లాక్ అయిపోవడంతో ఈ టాలెంటెడ్ డైరెక్టర్ అదే కథతో మరో హీరోని సంప్రదించినట్టు తెలుస్తోంది. ఆ హీరో మరెవరో కాదు టాలీవుడ్ టాలెంటెడ్ హీరో, రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి తో కింగ్డమ్ సినిమా చేస్తున్న విజయ్, ఆ తర్వాత రవికిరణ్ కోలా తో ఓ సినిమా, రాహుల్ సాంకృత్యన్ తో ఓ సినిమాకు కమిట్ అయిన విషయం తెలిసిందే. ఈ రెండింటి తర్వాత విజయ్ చేయబోయే సినిమా శౌర్యువ్ తోనే అని సమాచారం. దీని గురించి ఇంకా అఫీషియల్ అనౌన్స్మెంట్ లేదు కానీ ఇప్పటికే శౌర్యువ్- విజయ్ మధ్య డిస్కషన్స్ ఆఖరి దశకు చేరుకున్నాయంటున్నారు. అయితే గతంలో గౌతమ్ తిన్ననూరి, రామ్ చరణ్ తో సినిమా చేయాలనే ఆలోచనతో అతనికి ఓ కథ చెప్పగా, అది అనౌన్స్మెంట్ వరకు వచ్చి ఆగిపోయింది. అదే కథను గౌతమ్ ఇప్పుడు విజయ్ తో కింగ్డమ్ పేరుతో తెరకెక్కిస్తుండగా, ఇప్పుడు ఎన్టీఆర్ తో చేద్దామని శౌర్యువ్ రాసుకున్న కథను కూడా విజయే ఒప్పుకోవడం విశేషం.

## మహేష్-బన్నీల్లో ముందొచ్చేది ఎవరు?


ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ లుగా ఎస్ ఎస్ ఎంబీ 29- ఏఏ 22 చిత్రాలు హైలైట్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ లుగా ఎస్ ఎస్ ఎంబీ 29- ఏఏ 22 చిత్రాలు హైలైట్ అవుతోన్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా రాజమౌళి తెరకెక్కిస్తోన్న అడ్వెంచర్ థ్రిల్లర్ పై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ నే షేక్ చేస్తుందనే అంచనాలున్నాయి. అటు ఐకాన్ స్టార్ 22 సెట్స్ కు వెళ్లకముందే భారీ అంచనాలు నెలకొంటున్నాయి. - రీ-రిలీజ్ బ్లాస్ట్: నార్త్ అమెరికాలో 'జవాన్' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత అట్లీ టేకప్ చేసిన ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. అయితే ఇప్పుడీ రెండు సినిమాల్లో ఏది ముందు రిలీజ్ అవుతుంది? అన్నది ఆసక్తికరంగా. ఎస్ ఎస్ ఎంబీ 29 రిలీజ్ ఏడాదిని



రాజమౌళి ఇంకా ప్రకటించలేదు. ఎలా లేదన్నా ఏడాదిన్నర తర్వాతే ఆ సినిమా రిలీజ్ ఉండే అవకాశం ఉంది. ఇంకా అంతకు మించే సమయం తీసుకునే ఛాన్స్ ఉంది. బన్నీ చిత్రం ఇంకా ప్రారంభమే కాలేదు. ఈ సినిమా మహేష్ కి పోటీగా ఎలా అంటారా? అట్లీ నుంచి రిలీజ్ అయిన సినిమా లేవి ఇంత వరకూ డిలే కాలేదు. చెప్పిన సమయానికే రిలీజ్ అయ్యాయి. అట్లీ వేగంగా పూర్తి చేసి రిలీజ్ చేస్తాడు. అయితే అవన్నీ కమర్శియల్ చిత్రాలు కాబట్టి సాధ్యమైంది. కానీ బన్నీ సినిమా టెక్నికల్ అంశాలతోనూ ముడి పడి ఉంది. అలాంటప్పుడు సమయం కూడా ఎక్కువగానే పడుతుంది. ఇప్పుడెలా సాధ్యమంటే? అట్లీ ప్రారంభానికి ముందే ఓ ప్రణాళికతో రంగంలోకి దిగాడు. ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ నుంచే పోస్ట్ ప్రొడక్షన్ కి సంబంధించిన పనుల కోసం హాలీవుడ్ స్టూడియోలతో సంప్రదింపులు జరుపుతున్నాడు.




## సీతమ్మ జీవితాన్నే మార్చేసిన ఘటన!




అనుకోకుండా ఓ రోజు ఓ స్నేహితురాలు మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పడంతో అక్కడ పాల్గొందిట. మరాఠీ మాతృ భాష కావడంతో పెర్ఫార్మెన్స్ తో ఇరగదీసిందట. మృణాల్ ఠాకూర్ అలియాస్ సతీమ కెరీర్ దేదీప్యమానంగ సాగిపోతున్న సంగతి తెలిసిందే. 'సీతారామం' సక్సెస్ తర్వాత గ్యాప్ వచ్చినా? వరుస ప్రాజెక్ట్ లతో ఒక్కసారిగా బిజీ అయింది. ప్రస్తుతం బాలీవుడ్ లోనే ఐదారు సినిమాలు చేస్తోంది. ఇందులో 'డెకాయిట్' చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీలోనూ తెరకెక్కి స్తున్నారు. తెలుగులో అవకాశాలు వస్తున్నా? కథలు నచ్చకపోవడంతో అంగీకరించడం లేదు. అలా చాలా ప్రాజెక్టులే వదులుకుంది. పారితోషికంతో పనిలేకుండా కేవలం కథాబలం...సవాల్ విసిరే పాత్రలే కావాలం టోంది. కథల విషయంలో అంత బలంగా నిలబడింది కాబట్టే సక్సెస్ లు అందుకుం టుంది. అయితే నటిగా ఇంత బిజీ అవ్వడానికి కారణమైన కెరీర్ మూలాలను మృణాల్ మరోసారి గుర్తు చేసుకుంది. నటన పట్ల తనకు ఉత్సాహం ఉన్నా? దాన్ని ఎలా ఆచరణలో పెట్టాలో తెలియక చాలా ఇబ్బంది పడిందిట. తన కలను ఎలా స్వీకరిస్తారో తెలియక తనలో ఫ్యాషన్ ను గురించి ఎప్పుడూ కుటుంబ సభ్యులతో పంచు కోలేదుట. అనుకోకుండా ఓ రోజు ఓ స్నేహితురాలు మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పడంతో అక్కడ పాల్గొందిట.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com